క్విక్ టుడే

# మేడ్చల్ మల్కాజిగిరి

GREATER HYDERABAD

గురువారం, సెప్టెంబర్ 19, 2024






## ఘట్ కేసర్ - సికింద్రాబాద్ మధ్య మెట్రో డీలక్స్ బస్సులు

### చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత

**చెంగిచెర్ల, సెప్టెంబర్ 18 (క్విక్ టుడే న్యూస్) :**

ఘట్ కేసర్ నుండి సికింద్రాబాద్ వరకు రద్దీ సమయాలలో అధనంగా మెట్రో డీలక్స్ బస్సులను ప్రవేశపెట్టినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ ఘట్ కేసర్ బస్టాండ్ నుండి ఉదయం 7:45 నుండి సాయంత్రం 6.30 గంటల వరకు, సికింద్రాబాద్ నుండి ఉదయం 6.40 నుండి సాయంత్రం 5.25 వరకు ప్రతి 30 నిమిషాలకు మెట్రో డీలక్స్ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. ఘట్ కేసర్ నుండి సికింద్రాబాద్ వరకు ప్రతి (08) ఎనిమిది నిమిషాలకు బస్సు ఆర్డినరి బస్ సౌకర్యం ఉందని అధనంగా రద్దీ వేళలలో నడుస్తున్న మెట్రో డీలక్స్ బస్సులను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.




## జేపీ హాస్పిటల్ లో వైద్యం వికటించి యువకుడు మృతి

### ఆందోళన చేపట్టిన మృతుడి బంధువులు

**పీర్జాదిగూడ, సెప్టెంబర్ 18 (క్విక్ టుడే న్యూస్) :**

పీర్జాదిగూడలోని జేపీ హాస్పిటల్‌లో వైద్యం వికటించి యువకుడు మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పంజాల అజయ్ (32), తండ్రి రవి ఇటీవలే చనిపోయారు. దీంతో బాధలో ఉన్న అతను పీర్జాదిగూడ ముత్యవల్లి గూడలో నివాసం ఉంటున్న తన సోదరి ఇంటికి వచ్చాడు. ఈ నెల 15న అజయ్ బాత్రూంలో పడిపోవడంతో గమనించిన బంధువులు శబరిగార్డెన్ దగ్గరలో గల కృష్ణ సాయి హాస్పిటల్ కార్డియాలాజీ వద్దకు వెళ్లగా న్యూరో ప్రాబ్లమ్ ఉందని జేపీ హాస్పిటల్ కు వెళ్ళమని చెప్పడంతో ఇక్కడకు తీసుకొచ్చారు. అయితే తలకు ఆపరేషన్ చేసి వైద్యం అందిస్తుండగా బుధవారం ఉదయం అజయ్ చనిపోయాడని వైద్యులు బందువులకు చెప్పారు. దీంతో ఇప్పటివరకు బాగానే ఉన్న అజయ్ చనిపోయాడని వైద్యులు చెప్పడంతో ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వైద్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని హాస్పిటల్ వద్ద బంధువులు ఆందోళనకు దిగారు. ఇప్పటికి రూ.3 లక్షల సొమ్ము హాస్పిటల్ యాజమాన్యానికి చెల్లించామని, మేము వేరే హాస్పిటల్‌కు తీసుకెళ్తామంటే పంపించలేదని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. ఇటీవలే భర్తను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఉండగా ఇప్పుడు కొడుకు కూడా చనిపోవడంతో తల్లి బోరున విలపించడం అక్కడ ఉన్నవారందరినీ కలచివేసింది. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకూ బంధువులు ఆందోళన చేసినా యాజమాన్యం స్పందించకపోవడంతో వారు తీవ్రంగా మండిపడ్డారు. హాస్పిటల్ పై జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని బంధువులు కోరుతున్నారు. అయితే గతంలోనూ జేపీ హస్పిటల్‌లో పలువురు రోగులు మృతి చెందగా వివాదాలు కొనసాగినట్లు పలువురు స్థానికులు తెలియజేయడం కొసమెరుపు.



# అప్పుడు కూల్చారు.. ఇప్పుడు కట్టారు..

**ముడుపులు ముడితే అక్రమాలు సక్రమాలు అవుతాయా..?**

**నాగారం మున్సిపల్ అధికారుల అవినీతికి హద్దు లేదా..?**

**టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముడితే నిబంధనలు గాలికేనా..?**

**మున్సిపల్ చైర్మన్ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా..?**

**నాగారం, సెప్టెంబర్ 18 (క్విక్ టుడే న్యూస్) :**

రాష్ట్రంలో అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతో అక్రమ కట్టడాలను ఓవైపు ప్రభుత్వం కూల్చివేస్తుండగా నాగారం మున్సిపల్ పరిధిలో మాత్రం అవినీతి అక్రమాలకు అంతేలేకుండా పోతోంది. అది కూడా సాక్షాత్ కమిషనర్ కనుసన్నల్లో జరుగుతుండడం విచిత్రమే.. నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ షెడ్లకు కొదవ లేకుండా పోయింది. ఒకపక్క కమిషనర్ అవినీతికి మున్సిపల్ చైర్మన్ సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందువల్లనే అక్రమ షెడ్లు దర్శనమిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వానికి సవాల్ విసురుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. రాంపల్లి పరిధిలో జోరుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో పత్రికలో కథనాలు వస్తే తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు మళ్లీ వీటి నిర్మాణాలు పూర్తయ్యాయంటే పరిస్థితి అర్థమవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న కమిషనర్ అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి కూల్చివేసిన అక్రమ షెడ్లపై అందిన కాడికి దండుకొని తిరిగి నిర్మాణం చేయించడానికి పూర్తి సహాయ సహకారాలు అందించారని స్థానికులు మండిపడుతున్నారు. కమిషనర్ గా రాజేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమాలు జోరుగా సాగుతున్నాయని దానికి తోడు కౌన్సిల్ సభ్యులు తోడు కావడంతో ఇక అక్రమాలకు అవినీతికి హద్దు అదుపు లేకుండా పోయిందన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. నాగారం మున్సిపల్ కార్యాలయం ముందు అక్రమ సెల్లార్ తో అక్రమ అంతస్తుల భారీ నిర్మాణం జరిగినా మొక్కుబడిగా కూల్చి తిరిగి నిర్మాణానికి లంచాలు తీసుకొని మౌనం వహించారాన్న విమర్శలు ఉన్నాయి. నాగారం మున్సిపల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ ఏకమై అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణాలు చేయించడమే వీరి వృత్తిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి నాగారం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





## లక్కీ డ్రాలో లడ్డూ విజేతగా కొత్త లక్షిత్ గౌడ్

**నాచా రం, సెప్టెంబర్ 18 (క్విక్ టుడే న్యూస్) :**

నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాథుని లడ్డు లక్కీ డ్రా వేయడం జరిగింది. ఈ లక్కీ డ్రా లో సుమారుగా 50 మంది పాల్గొన్నారు. ఈ లక్కీ డ్రా మేడల మల్లికార్జున గౌడ్, ఊటుకూరి దేవేందర్ గౌడ్ చేతుల మీదుగా డ్రా ను తీశారు. ఇందులో కొత్త లక్షిత్ గౌడ్ లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లక్షిత్ గౌడ్ తండ్రి విజయ్ చందర్ గౌడ్ మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా మా కుటుంబం పై ఉండాలని కోరుకుంటున్నామన్నారు. లక్కీ డ్రా లో మా కుటుంబానికి లడ్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కొత్త వెంకటేష్ గౌడ్,సాయిరామ్,చిన్న సాయిరామ్ గౌడ్, మహేందర్ రెడ్డి, సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.